ప్రజాశక్తి

ఆదివారం 16 మార్చి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

వినియోగదారుల హక్కులు పరిరక్షించుకోవాలి

ఎన్‌టిఆర్ కలెక్టర్ లక్ష్మీశ

... వార్త 4లో

సెలవు దినాల్లోనూ పన్ను చెల్లింపులు : విఎంసి కమిషనర్

... వార్త 8లో



లక్ష్యం చేరని ముద్రా రుణాలు

కేంద్ర ప్రభుత్వం నేతన్నలను చిన్న చూపు చూస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత వస్త్ర ఉత్పత్తులపై ఐదుశాతం జిఎస్‌టి విధించింది. ప్రధాన మంత్రి ముద్రా యోజన (పిఎం ఎంవై) స్కీం రుణాలు మంజూరులోనూ నిర్లక్ష్యం చేస్తోందనే విమర్శలు వినవస్తున్నాయి. బ్యాంకర్ల కొర్రీలతో నేతన్నలు రాయితీని కోల్పోవాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే జిల్లాకు కేటాయించిన ముద్రా రుణాలు లక్ష్యం చేరే పరిస్థితి కనిపించడం లేదు.

- బ్యాంకుల కొర్రీలు.. గ్యారెంటీ ఉంటేనే నేతన్నలకు రుణాలు
- కృష్ణాలో 526 మందికి రూ.2 63 కోట్లు ఇవ్వాలని లక్ష్యం
- 138 మందికి ఇచ్చిన మొత్తం రూ. 95 లక్షల 65 వేలు మాత్రమే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లాలో 37 చేనేత సొసైటీలున్నాయి. 5,200 మందికిపైగా కార్మికులు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. పిఎంఎంవై ద్వారా వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 526 మందికి రూ. 2.63 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యాపార అవసరాలకు ఒకొక్క కార్మికునికి రూ. 50 వేల నుంచి 2 లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేకుండా రుణాలు అందించాల్సి ఉంటుంది. రుణ మొత్తంలో నేతన్నలకు 20 శాతం రాయితీ ఉంటుంది. బ్యాంకు మంజూరు చేసిన రుణం ప్రామాణికంగా అత్యల్పంగా రూ. 10 వేల నుంచి అత్యధికంగా రూ. 25 వేల వరకు నేతన్నలు రాయితీ పొందవచ్చు. ఈ వార్షిక సంవత్సరంలో ఈ స్కీంను ఉపయోగించుకోవడానికి ఈ 856మంది దరఖాస్తు చేశారు. నిర్ధేశించిన లక్ష్యంలో కొద్ది మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారు. 138 మందికి రూ. 95 లక్షల 65 వేలు రుణాలు అందాయి. 15 రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం గడువు ముగిసిపోనుంది. ఈ క్రమంలో కేంద్రం ప్రవేశపెట్టిన సబ్సీడీ రుణాలు లక్ష్యం చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు.

బ్యాంకర్ల కొర్రీలు : ముద్రా రుణాల మంజూరుకు లబ్ధిదారులు స్థిర, చర ఆస్తులకు సంబంధించిన ఎటువంటి గ్యారెంటీ బ్యాంకులకు చూపాల్సిన అవసరం లేదని కేంద్రం ప్రచారం చేస్తోంది. క్షేత్రస్థాయిలో కేంద్రం చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. షఉరిటీ లేనిదే రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు నిరాకరిస్తున్నారు. సిబిల్ స్కోర్, ఇతరత్రా నిబంధనలను పరిశీలించి మాత్రమే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయి. ముద్రా రుణానికి దరఖాస్తు చేసుకున్న నేతన్నల్లో అత్యధికులకు రుణాలు అందుకోలేని పరిస్థితి ఏర్పడింది.

పథకాల అమల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వాలు అమలు సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక సూచించారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకు స్థాయి సంఘ సమావేశాలు ఆయా స్థాయి సంఘాల చైర్మన్‌ల అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు నూతనంగా ప్రవేశ పెట్టి అమలు చేసే సంక్షేమ పథకాల వివరాలు క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులకు తెలియడం లేదని ఇలాగైతే ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతాయని పలువురు అధికారులను ప్రశ్నించారు. పథకాలపై ప్రజా ప్రతినిధులకు పూర్తి స్థాయిలో సమాచారం అందించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. విద్య శాఖపై జరిగిన సమీక్షలో చైర్మన్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలపాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకించి స్ఫూర్తి స్టడీ మెటీరియల్సు అందజేశామని, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ కోసం పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించామన్నారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే మంచి ఫలితాలు సాధించి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి

మిగతా 2లో

తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

- కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ



స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ, జిల్లా పంచాయతీ అధికారి అరుణ, తదితరులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : తడి పొడి చెత్తను తప్పనిసరిగా వేరువేరుగా సేకరించాలని, అందుకు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆయన ఉయ్యూరు మండలం, పెదఓగిరాల గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధానాన్ని పరిశీలించారు. స్థానిక సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మి కంపోస్ట్ ఎరువు తయారీని పరిశీలించారు. గ్రామంలో చెత్తను శుభ్రం చేసి పరిశుభ్రతపై అధికారులు, గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని చెబుతూ, చెత్తను వేరువేరుగా ఇవ్వని ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ క్రమంలో ఆయన పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను టార్పాలిన్ పై కుప్పగా పోసి తడి, పొడి చెత్తను ఎలా వేరు చేయాలో స్వయంగా చేసి చూపించారు. భూమిలో కలిసిపోయే కూరగాయల వ్యర్థాలు, పండ్ల తొక్కలు, కుళ్ళిన పండ్లు, ఇంట్లో మిగిలిన ఆహార పదార్థాలను ఒక బుట్టలో వేయాలని, తిరిగి వినియోగించుకునేందుకు ఉపయోగపడే

మిగతా 2లో



16-3-2025 ఆదివారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23

17-03-2025 సోమవారం

సహర్ (ఉదయం) : 4.56

తాగునీరు లేక ఇబ్బందులు

- సిపిఎం బృందానికి ఆటోనగర్ కార్మికుల సమస్యల గోడు
- తక్షణమే ఆటోనగర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి - విజయవాడ

ఆటోనగర్‌లో మంచి నీరు లేదు, వైద్యం అందడం లేదు, ఉపాధి లేక కార్మికులు పనులు కోల్పోతున్నారని, ఆటోనగర్ దాని ప్రభావాన్ని కోల్పోతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఆటోనగర్ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందంతో కలిసి ఆయన పర్యటించారు. ఆటోనగర్ కార్మికులు, చేతి వృత్తి దారులు, చిరు వ్యాపారుల పరిస్థితి దుర్లభంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సిపిఎం బృందానికి కార్మికులు సమస్యలు

మిగతా 2లో



సిపిఎం బృందానికి సమస్యలు వివరిస్తున్న కార్మికులు



స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మైలవరం ఎంఎల్ఎ కృష్ణప్రసాద్

ప్లాస్టిక్ నివారణకు కృషి : కలెక్టర్ లక్ష్మీశ

వార్త 4లో

మొదటిపేజీ తరువాయి

తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

ఇతర వస్తువుల వ్యర్థాలను మరో బట్టలో వేసే విధంగా ప్రజలకు వివరించాలన్నారు. తడి చెత్తను స్థానికంగా ఉండే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కు తరలించి వర్మి కంపోస్ట్ తయారీ, అమ్మ కాల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ, ఉద్యాన శాఖ జిల్లా అధికారిణి జె జ్యోతి, తహసిల్దార్ సురేష్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

అన్ని పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేసి సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉండేలాగా సర్దుబాటు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి డ్రాప్ అవుట్ లేకుండా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులపై కూడా ఉందన్నారు. అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద సౌరఫలకాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఆదాతో పాటు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కలిగించి ప్రజలను ప్రోత్సహించాలన్నారు. మత్స్యకార భరోసా కింద మత్స్యకారులకు వేట నిషేధ భతిని అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చేనేత కార్మికులు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి కార్మికులకు సబ్సిడీతో రుణ సహాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో పెనుగంచిప్రోలు, పామర్రు, విసన్నపేట, నూజివీడు, నందివాడ, చాట్రాయి, విజయవాడ గ్రామీణ, కంచికచర్ల జడ్పిటిసి సభ్యులు పూట్ల నాగమణి, కూనపురెడ్డి స్వరూప రాణి, భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, గుడిమళ్ళ కష్ణంరాజు, దుర్గా కుమారి, చెలికాని అనూష, సువర్ణ రాజు, ప్రశాంతి, జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, ఉప సీఈవో ఆనంద్ కుమార్, డ్వామా పిడి శివ ప్రసాద్ యాదవ్, డీఈవో రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, చేనేత జౌళి అధికారి సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

తాగునీరు లేక ఇబ్బందులు

ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వేల కార్మికులు పనిచేసే చోట, నిత్యం ప్రమాదాలకు నిలయమైన ఆటోనగర్‌లో అత్యవసర వైద్య సదుపాయం ఏర్పాటు చేయలేదన్నారు. విజయవాడకు వెన్నెముకగా ఉన్న ఆటోనగర్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల క్రితం విజయవాడ నగరంలో ఏర్పాటైన ఆటో నగర్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది కార్మికులు, చేతివృత్తిదారులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు, కానీ ఆటోనగర్ అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేశారని మండిపడ్డారు. కృష్ణానది తీరాన ఉన్నా ఇప్పటికీ కనీసం తాగడానికి మంచినీరు కూడా అందించలేదంటే పాలకులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారాలు లేవని, చేతి వృత్తులు లేవని, గతంలో వందల సంఖ్యలో పనిచేసిన కాల్ సెంటర్స్ ఉద్యోగులు ఇప్పుడు తగ్గిపోయారని అన్నారు. సాఫ్ట్వేర్, కాల్ సెంటర్లు నడిపిన భవన సముదాయాలు పరిశీలించి నప్పుడు ఖాళీ భవనాలు దర్శనమిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పి.కృష్ణ, నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.చిన్నారావు, టి.చంద్రశేఖర్,కె.రమణ, నగర కమిటీ సభ్యులు రవీంద్ర, వి.బి.రాజు, నాగేశ్వరరావు, గురుమూర్తి, డి. వరప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల్లో పద్ధతి మార్చిన విద్యాశాఖ

ప్రజాశక్తి - గంపలగూడెం :


2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి, పదో తరగతి పరీక్షల్లో విద్యాశాఖ పద్ధతి మార్చినట్లు తెలుస్తోంది. చివరి పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు (పర్యవేక్షకులు)గా, ప్రాథమిక (ఎస్‌జిటి)పాఠశాలల ఉపాధ్యాయులను నియమించేవారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఇతరులపై ఆధారపడ (మాస్ కాపీయింగ్‌కు తావు) లేకుండ విద్యాశాఖ చర్యలు తీసుకునేది. మండలంలో ఎస్‌జీటీల కొరత ఏర్పడితే స్కూల్ అసిస్టెంట్లను నియమించినప్పటికీ సబ్జెక్టు (ఇన్విజిలేటర్) పర్యవేక్షకునిగా ఉంచరు. అలా జరిగితే మాస్ కాపీ జరిగే అవకాశం లేకపోలేదు. ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగనున్న పది పరీక్షలకు ఎన్నడూ లేని విధంగా ఎస్జీటీలతో పాటు, స్కూల్ అసిస్టెంట్‌లను ఇన్విజిలేటర్లగా వేయడాన్ని గమనిస్తున్నాం. మండలంలోని 5 పరీక్ష కేంద్రాలను స్థానిక విద్యాశాఖ సిద్ధం చేసింది.

సిద్ధార్థ విద్యాలయం ఊటుకూరు 148, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊటుకూరు 194, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంపలగూడెం 170, శ్రీ సరస్వతి తోట మూల 194, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 161, వెరసి 808 మంది విద్యార్థులు పది పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్, ఏబీఎ ఎం అమ్మిరెడ్డిగూడెంతో పాటు మరో 8 ప్రైవేట్ హైస్కూల్స్ నుండి ద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పర్య వేక్షకులుగా 54 మందిని నియమిస్తూ జిల్లా విద్యా శాఖ నుండి ఉత్తర్వులు అందాయి.

హైస్కూల్ ఉపాధ్యాయులు 18 మంది స్కూల్ అసిస్టెం ట్లు (జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో పనిచేసే), ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు 36 మంది ఇన్విజిలేటర్లు ఉత్తర్వులను అందుకున్నారు. కాగా, తెలుగు, హిందీ పరీక్షల కు ఆ సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యా యులే పర్యవేక్షణ చేయనున్నట్లు సమా చారం. ఫలితంగా, నేరుగా మాస్ కాపీ యింగ్ జరిగిం చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. విజి లేటర్ ఉత్తర్వులు అందుకున్న వారిలో సింగిల్ ఉపాధ్యాయులు సైతం ఉండ టం గమనార్హం. గతంలో స్థానిక విద్యాశాఖ ఇచ్చిన సమాచారం మేరకు ఇన్విజిలేటర్ల ఎంపిక జరగగా, ఈసారి దానికి విరుద్ధంగా జిల్లా విద్యాశాఖ నుండే ఉత్తర్వులు రాగ, పలు అనుమానాలకు తాగిస్తోంది. పరీక్షలు డేబైడే జరుగుతాయి. రిపోర్టింగ్ టైం విషయానికొస్తే, ఇన్విజిలేటర్ ఉదయం 8:30 గంటలకు, విద్యార్థులు 8:45 గంటలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12: 45 వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుంది. పైన పేర్కొన్న మార్పు చేర్పులు చేసి, మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మే నెలాఖరు వరకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో విన్నకోట రైతులు శనివారం ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలని,మినుము క్వింటాకు 92 వేలు గత సంవత్సరం రేటుకు బోనస్ ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ రైతు సంఘం ,కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో విన్నకోట సచివాలయం వద్ద రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. రైతు సంఘం మండల నాయకులు డాక్టర్ రోంపిచెర్ల జోస్నా సత్యమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మేలు చేసేలా ఉండాలని కానీ మధ్య దళారులను బాగుచేస్తే ఎవరికి లాభమని ప్రశ్నించారు. సిపిఎం మండల బాధ్యులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం స్పందించపోతే 20 గ్రామాల్లో ఇదే విధంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సమస్యలతో పాటు కౌలు రైతులకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే యజమాని సంతకం లేకుండా కౌలు కార్డు ఇచ్చేలా చట్టం చేయాలని మెమోరండాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు,కౌలు రైతులు వేమన నాగరాజు, డి.సుబ్బారావు, ఆర్.శేషాచార్యులు, బోళ్లపాటి పెద్దిరాజులు, జోగి రవి, దోన నరసింహారావు, పాల్గొన్నారు.



టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి :ఎంఇఒ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల 17వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవనిగడ్డలో నీ నాలుగు సెంటర్లలో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ ఎన్ శివశంకరరావు తెలిపారు. ప్రభుత్వ నాలుగు పాఠశాలల్లో చదివే విద్యార్థులు 291 మంది, ఏడు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 278 మంది విద్యార్థులు మొత్తం 11 పాఠశాలల కు చెందిన 569 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని, అయితే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 9:15 గంటలకు హాజర అవ్వాలన్నారు. ఏ విధమైన ఎలక్ట్రికల్ వస్తువులు తీసుకురారాదని ప్రతి పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈఓ చెప్పారు. రోజు మార్చి రోజు జరిగే ఈ పరీక్షలు సోమవారం నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.



నాగాయలంక పోలీస్‌స్టేషన్‌కు కారు బహూకరణ

ప్రజాశక్తి - నాగాయలంక : లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ అధినేత, సామాజిక సేవా తత్పరుడు గడ్డిపాటి శ్రీనివాసరావు (జీఎస్ రావు) నాగాయలంక పోలీస్ స్టేషన్ కు కారు బహుకరించారు. దివి ప్రాంతంలో శాంతి భద్రతలను సమర్ధవంతంగా నిర్వహించడంలో అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులు చేస్తున్న కషిని జీఎస్ రావు ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు శనివారం కలసి పోలీస్ స్టేషన్ కోసం కొనుగోలు చేసిన వాహనాన్ని అప్పగించగా ఆయన సేవాభావాన్ని ఎస్పీ ప్రత్యేకంగా కొనియాడారు. జీఎస్ రావు లాంటి వ్యక్తులు పోలీసుల సేవలను గుర్తించి నాగాయలంక పోలీస్ స్టేషన్‌కు ఒక వాహనాన్ని అందించడమే కాక చల్లపల్లి పోలీస్ స్టేషన్కు కూడా వాహనాన్ని ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : కాగిత

ప్రజాశక్తి- గూడూరు : ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు, ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ కాగితకృష్ణ ప్రసాద్ సూచించారు.శనివారం గూడూరు మండలం గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమతో పలకరించి స్నేహపూ ర్వకంగా వారితో మసులుకొని వైద్యం అందించాలని కోరారు. ఆసుపత్రి అభివద్ధి డైరెక్టర్లుగా నియమితులైన గొరిపర్తి ఫణి రాజ్,రాసంశెట్టి దుర్గారావు, బేతాళ స్వామి లను పూలమాలలతో సత్కరించి అభినం దనలు తెలిపారు. డైరెక్టర్లులు డాక్టర్లతో సమన్వయం చేసుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో సహకరించాలని కోరారు. డీసీ చైర్మన్ పోతన స్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం ,బిజెపి అధ్యక్షులు కోలపల్లి రజిని కుమార్ ,రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి యాన్ ఏ బేగ్ పాల్గొన్నారు.

18న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గన్నవరం : నైపుణ్యాల అభివద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు ఈనెల వ తేదీన మంగళవారం గన్నవరం లోని "ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ డి.కె. బాలాజీ తెలిపారు. మరిన్ని వివరాలకు 94940 05725 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

చిత్రపటం అందజేత

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం గ్రామ సచివాలయానికి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటం, ఒక గోడ గడియారం గ్రామంలో సోషల్ వర్కర్ ఎండ వెంకటేశ్వరరావు నేతత్వంలో స్థానికులు అందజేశారు. గ్రామ సర్పంచ్ నత్త మరియమ్మ, పమిడి పెంటయ్య, బడాని కన్నయ్య, సింగవరపు నరస్సారావు. మజ్జాడ గణేష్ లు పాల్గొన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-గూడూరు : ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ వై శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండలం, పోసినవారిపాలెం గ్రామంలో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.గంజాల ప్రవీణ్ అనే వ్యక్తికి చెందిన సుమారు 20 లీ.నాటు సారా ను మరియు సుమారు 200 లీ. పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామశేషయ్య, ఎస్ వినోద్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్ కొల్లి రాజేష్ ఆర్థిక వితరణతో గుడివాడ లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఈ శిబిరంలో 26 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పదిమందికి శుక్లాలు ఉన్నట్టుగా వైద్యులు గుర్తించారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేస్తారు. ప్రపంచ గ్లకోమ వారోత్సవాలు సందర్భంగా వచ్చిన బాధితులకు డాక్టర్స్ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ ప్రతినిధులు మేరుగు పెరుమాళ్ళు, యలమంచి పూర్ణచంద్రప్రసాద్. సూరపనేని పరంధామయ్య, జంగం మోహనరావు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామ పంచాయితీ కార్యాలయము - కంచికచర్ల

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.5/2024 **తేది.15.03.2025.**

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది.17-03-2025వ తేది ఉదయం గం.10.00 నుండి మధ్యాహ్నం గం.1.00ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం.3.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు స్వీకరించుట లేక తిరస్కరించుటకు ఏవిధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారము పంచాయితీ కార్యదర్శివారికి కలదు. వివరములకు కార్యాలయ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటమ్ వివరము	కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1	2	3	4
1.	గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహించుటకు 60 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
2.	గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుటకు 5 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు (నిర్వహణ గ్యాపులు వేయుటకు గుంటలు తవ్వుట మరియు పూడ్చుకొనుట వారే నిర్వహించుకొనవలెను.)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
3.	గ్రామ పంచాయితీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణకు ఐటి.ఐ సర్టిఫికేట్ కలిగిన ఒక ఎలక్ట్రీషియన్ ఇరువురు హెల్పర్లు సప్లయి చేయుట.	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.5,000/-
4.	గ్రామ పంచాయితీ ఏరియాలోని చెత్త ట్రాక్టర్లకు ఐదుగురు (5) డ్రైవర్లను సప్లయి చేయుట (రవాణా శాఖ వారి లైట్ మోటారు వెహికిల్ లైసెన్సు కలిగియుండవలెను.)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1,000/-
5.	గ్రామము మంచినీటి సరఫరా సామాన్లు మరియు పారిశుధ్య నిర్వహణ సామాన్లు సరఫరా చేయుట.	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-
6.	గ్రామము నందు వివిధ రకములైన పనులకు అవసరమైన పనులకు జెసిబి సప్లయ్ గంట ఒకటికి	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-

గమనిక :- 1) 1 నుండి 4 వరకు గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయితీ ఆర్థిక నిల్వను బట్టి చెల్లింపులు చెల్లించబడును. 3) ఏజన్సీకి ఎటువంటి అడ్వాన్సులు ఇవ్వబడవు.

(సం) శ్రీమతి వేల్పుల సునీత
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

(సం) వి.బ్రహ్మం
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

గ్రామపంచాయతీ కార్యాలయం, కుమ్మమూరు

ఆర్.ఓ.సి. నెం. నిల్/20245 **టెండరు ప్రకటన** **తేది : 15-03-2025**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, కుమ్మమూరు గ్రామపంచాయతీ నందు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలము (2025-26) ఏజెన్సీ ద్వారా, కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 21-03-2025వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షరతులు, వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరం	పోస్టులు	కాలము	ధరావత్తు రూ.
1.	స్వీపరు పోస్టులు	2	ది.1-4-2025 నుండి	పోస్టు-1కి 1000/-లు
2.	మోటారు ఆపరేటర్	1	ది.31-3-2026 వరకు	చొప్పున చెల్లించవలెను.

గమనిక:- 1) గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధులు లభ్యతనుబట్టి పేమెంట్ చేయబడును.
3) టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దుపరచుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) సింగిల్ టెండర్సు అనగా పోస్టుల వారీగా దఖలు పర్చుటకు పోస్టు 1 కి రూ.1000/-లు ధరావత్తు చెల్లించవలెను.

సం॥ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కుమ్మమూరు

సం॥ జె.వీరబాబు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కుమ్మమూరు

గ్రామ పంచాయతీ కార్యాలయము - నిడమానూరు

టెండరు ప్రకటన

Roc. No. 5/2024-25, **Dt.12.03. 2025**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరమునకు అనగా ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు 365 రోజుల కాలమునకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను ది.20.03.2025 తేది మధ్యాహ్నం గం. 12.00 ల వరకు ఈ గ్రామ పంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం.2.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షం లో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయము పని వేళల యందు తెలుసుకోన గలరు.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ పనులు - 46 మంది వ్యక్తుల సేవలు (స్వీపర్లు, డ్రైన్ క్లీనర్ లు - 42 మంది, ట్రాక్టర్ డ్రైవర్స్ - 4 మొత్తం - 46 మంది వ్యక్తుల సేవలు) మంచి నీటి సరఫరా నిర్వహణ-5 వ్యక్తుల సేవలు పనులు వీధి దీపముల రిపేరు నిర్వహణ - 1 వ్యక్తి సేవలు పనులు మొత్తము రోజు 1 కి పై పనులకు 52 మంది వ్యక్తుల సేవలు కాంట్రాక్టు పద్ధతిపై వినియోగించుట	ది.01.04.2025 నుండి ది.31.03.2026	రూ.10,000/-

(సం) శీలం రంగారావు,
సర్పంచ్
గ్రామ పంచాయతీ, నిడమానూరు

(సం) యస్.వి.నరసింహారావు,
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, నిడమానూరు.



స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఆస్పత్రి సిబ్బంది

కమ్యూనిటీ ఆస్పత్రిలో స్వచ్ఛతాహీ సేవా

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ గార్గేయి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని శనివారం సిబ్బంది నిర్వహించారు. గార్గేయితో పాటు నర్సులు, సిబ్బంది చీపుర్లు చేతపట్టి ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గార్గేయి ఆసుపత్రికి వచ్చిన రోగులకు, వారికి తోడుగా వచ్చిన సహచరులకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. కనీసం నెలలో ఒక రోజైనా ఇంటిని పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీని వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మురుగునీరు నిలవలేకుండా చేసుకోవడం, చెత్తా చెదారం ఎప్పటికప్పుడు తొలగించుకోవడం, ఇంటిలోపల రోజు శుభ్రం చేసుకోవడం వంటి పనులను దినచర్యగా అలవాటు చేసుకోవాలని డాక్టర్ గార్గేయి సూచించారు.

నేడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యారంగా , ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులని సన్నద్ధం చేయు నిమిత్తం కార్యాచరణ చేయు నిమిత్తం ఆదివారం నగరంలోని ఎం.బి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు ఏ.సుందరయ్య కోరారు. నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సదస్సు జయప్రదం కోరుతూ శనివారం సదస్సు జరిగింది ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ చేయాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి ఇస్తానని చెప్పిన ప్రభుత్వం నేటికీ పిఆర్‌సి కమిషనర్ నియమించకపోవడాన్ని ఖండిస్తూ వెంటనే కమిషనర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ పిఆర్‌సి ఇచ్చేలోగా మధ్యంతర భృతి 30శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి పంచాయతీకి మోడల్ స్కూల్‌తో పాటు ఒక కిలోమీటర్ పరిధిలో ప్రతిచోటా బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎం.కృష్ణయ్య, పి.లీల, పి.నాగేశ్వరరావు, కె.గంగరాజు, బి.రమణయ్య, డి.హరి ప్రసాద్, మహేశ్వర వెంకటేశ్వరరావు, ఎ.గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

18న విజయవాడలో డప్పు కళాకారుల ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నాచౌక్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి డప్పు కళాకారుల సంఘం ధర్నాను డప్పు కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి ఎం.కుటుంబరావు కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి గ్రామాలలో శనివారం డప్పు కళాకారుల సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డబ్బు కళాకారుల పెన్షన్‌లను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తుందని, డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి, జగ్గయ్యపేట మండలాల డప్పు కళాకారు సంఘం కార్యదర్శులు గుడేటి ఆదాం, కూచిపూడి చిట్టిబాబు, డప్పు కళాకారుల సంఘం సభ్యులు కూచిపూడి జయరాజు పాల్గొన్నారు



ప్లాస్టిక్, కాలుష్య నివారణకు అవగాహన, ప్రతిజ్ఞ

జిల్లావ్యాప్తంగా స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు - పలు ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు - షాపు యజమానులకు అవగాహనా కార్యక్రమాలు

పాల్గొన్న కలెక్టర్, విఎంసి, పలు మున్సిపల్ కమిషనర్లు, ఎంఎల్‌ఎలు, అధికారులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పర్యావరణానికి హానికరమైన 19 రకాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిందని, ఆ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలి. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఆటోనగర్ ఐలా సంస్థ, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహానాడు రోడ్‌లో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎల్‌ఎ గద్దె రామ్మోహన్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్‌ఎ గద్దె రామ్మోహన్ పర్యావరణ పరిరక్షణం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో ప్రజలందరూ మరింతగా బాధ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాస్, జెడ్.ఎమ్.ఎ.పి.ఐ.ఐ.సి జోనల్ కమిషనర్ కె.బాబ్జీ, ఐలా మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గా ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్‌లతో పాటు స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం శనివారం ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిఎల్‌ఎ జి.జయలక్ష్మి, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. తొలుత చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్టు తయారీ, విక్రయాల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా నేటి నుండి మనం చేసుకునే సంకల్పం భావితరాలకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్లాప్ మిత్రాలను సత్కరించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచ్ కె.దేవమాత, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని ఇంకా ఈ కార్యక్రమములో పి డి - డ్వామా రాము ఇబ్రహీంపట్నం మండల ప్రత్యేక అధికారి ఆర్ అండ్ బి ఎస్ ఇ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్, మండల పరిషద్ అభివద్ధి అధికారి పాల్గొన్నారు. **విజయవాడ :** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కేవల ప్రజల సహకారంతోనే సాధ్యం అని విజయవాడ నగర పాలక సంస్థ మేయర్, రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం వన్ టౌన్, పంజా సెంటర్ నందు జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ ధ్యానచంద్రతో పాల్గొన్నారు. మేయర్, విఎంసి కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించారని, ప్రజలందరూ దీనికి సహకరిస్తూ కేవలం గుడ్డ సంచులను, జూట్ సంచులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబ్దుల్ అకిబ్ అర్షద్, ఉమ్మిడి వెంకటేశ్వరరావు, బోయి సత్యబాబు, మరుపిళ్ళ రాజేష్, మహదేవ్ అప్పాజీరావు, అధికారులు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్ పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండల పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. **విజయవాడ :** సింగిల్ యూజర్ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు భవిష్యత్తు ఇవ్వాలని సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు కోరారు. విజయవాడలో 50వ డివిజన్‌లోని పోతురాజు స్వామి ఆలయం నుండి శానిటరీ ఆఫీసు వరకు స్వచ్ఛ్ ఆంధ్రా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యబాబు మాట్లాడుతూ



50వ డివిజన్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

పర్యావరణ పరిరక్షణకు అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన నెల, నీరు, ఆహారం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను చేరి మానవ జీవితానికి పెనుముప్పు దాగి ఉందని తెలియజేస్తూ వాటి వల్ల వచ్చే నష్టాలను వివరంగా తెలియజేశారు. **మైలవరం :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మైలవరం, పుల్లూరు పంచాయతీల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడొద్దని నినాదాలు చేశారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం పుల్లూరు సర్పంచులు మంజు భార్గవి, నాగమల్లేశ్వరి, సెక్రటరీలు ఎండి రఫీ, అంకబాబు, పలువురు ప్రజాప్రతినిధులు వర్తక వాణిజ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడైతే వర్షపునీళ్లు నిలుస్తాయో అక్కడ దోమలు వస్తాయి, అపరిశుభ్రత పెరుగుతుందన్నారు. అనంతరం స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర పై అవగాహన కల్పిస్తూ పట్ట ణంలో ప్రదర్శన



విజయవాడలో ప్రత్తిజ్ఞ చేస్తున్న మేయర్, విఎంసి కమిషనర్, కార్పొరేటర్లు, తదితరులు

నిర్వహించి అన్న క్యాంటీన్ వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ గతం కస్తూరిబా యి, కమిషనర్ జి.లోవరాజు, డాక్టర్ టి.రామ కోటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, ఎమ్మార్వో మనోహర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రంలో విజన్ 2047లో భాగంగా స్వర్ణాంధ్ర - స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మల్లాది రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలాజీ కుమార్ సారధ్యంలో తడి పొడి, ప్రమాదకర చెత్త గురించి వివరించారు. డస్ట్ బిన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు **కంచికచర్ల :** సింగిల్ యూజర్ ప్లాస్టిక్‌ను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపిడిఒ బి.లక్ష్మి అన్నారు. కంచికచర్ల, పరిటాల గ్రామ పంచాయితీల్లో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర, సింగల్ యూజర్ ప్లాస్టిక్కు నిర్మూలద్దాం అనే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కంచికచర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల సునీత అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. **తిరువూరు :** ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్ వస్తువు లతో పర్యావరణంతో పాటు ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ వీటి విని యోగాన్ని స్వచ్ఛందంగా నిషేధదించాలని తిరు వూరు రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె. మాధు రి సూచించారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరువూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని తహశీల్దార్ డిప్యూటీ తహసీల్దార్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు. **చందర్లపాడు :** మండలంలోని అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, ప్రతిజ్ఞ ద్వారా స్వర్ణాంధ్ర అవశ్యకత, యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం గురించి గ్రామ ప్రజలకు తెలిపారు.

వినియోగదారుల హక్కులు పరిరక్షించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : చైతన్య స్ఫూర్తి వినియోగదారుల హక్కులకు దిక్సూచి అని... వినియోగదారులు తమ హక్కులపై తప్పనిసరిగా అవగాహన పెంపొందించుకొని, హక్కులను పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల శాఖ-దీపం 2 పథకం, ఆహార భద్రత ప్రమాణాలు, తూనికలు-కొలతల శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువు నాణ్యత, పరిమాణం, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు వినియోగదారు హక్కు అని వివరించారు. మార్కెట్లో లభించే వివిధ రకాల వస్తువుల నాణ్యత, సరైన ప్రమాణాలతో రూపొందాయా అనే అంశంపై వినియోగదారులు దృష్టిసారించాలని అన్నారు. యూఎన్‌వో మార్గదర్శకాలు తదనంతరం చట్టాల రూపకల్పన, 1986 నాటి చట్టం, 2019 చట్టంలోని ముఖ్యాంశాలు తదితరాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎస్‌వో ఎ.పాపారావు, లీగల్ మెట్రాలజీ అధికారి ఎ.కృష్ణచైతన్య, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** స్థానిక డాక్టర్లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల గురించి, వినియోగదారుల సంఘం, వ్యాపారుల బాధ్యతలు న్యాయపరమైన విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీలు పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రభుత్వ పథకాలు అందడం లేదు

- రోడ్లు గోతులమయంతో తీవ్ర ఇబ్బందులు
- ప్రజా చైతన్య యాత్రలో సమస్యలపై ప్రజలు గగ్గోలు



బందరులో సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : బీబీ గూడెం వయా చక్రవరం మీదుగా కొత్తగూడెం వచ్చే తారు రోడ్డు గోతులు పడడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కొత్తగూడెం ప్రజలు సిపిఎం నాయకుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామంలో నిర్వహించారు. ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం వస్తే గ్రామంలో మంచినీటి సమస్య ఎదురవుతుందని, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా రోడ్లను అభివద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు మలుపు వద్ద రోడ్డును పునర్ నిర్మించాలని రైతులు కోరారు. గొర్రెలు మేకల పెంపకం దారులకు ప్రభుత్వ పథకాలు రావడంలేదని తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, శ్రీమన్నారాయణ, ఎలీషా రావు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ను వెంటనే తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్లో ఉన్న డంపింగ్ యార్డ్ వెంటనే తొలగిం చాలని, గత 25 సంవత్సరాలు పైబడి అక్కడే నివాసం ఏర్పరచుకొని ఉంటున్న కుటుంబాలకు ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసి వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకు చైతన్య యాత్రలో భాగంగా శనివారం కార్పొరేషన్ లోని 36 డివిజన్లో డంపింగ్ యార్డ్ వద్ద నివాసం ఉంటున్న ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. 25 సంవత్సరాలగా ఇంటి పన్నులు, కరెంట్ బిల్లు కడుతున్నా పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు మొం పెట్టుకున్నా పట్టాలు ఇవ్వలేదని అక్కడి ప్రజానీకం సిపిఎం బందం దష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా కొడాలి శర్మ మాట్లాడుతూ అధికార ప్రతి పక్ష పార్టీలు ఈ చెత్త డంపింగ్ యార్డ్ ని తొలగిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయలేదన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి ఇక్కడే నివాసం ఉంటున్న కుటుంబాలకు ప్రభుత్వ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, పార్టీనగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు సిహెచ్.జయ రావు, టి చంద్రపాల్, పేటేటి రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలం ఆముదల పల్లి గ్రామ పంచాయతీలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం పర్యటించింది. పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్య, డ్రైనేజీ ఉందని, అలాగే ఆనందరావుపేటలోని ఇళ్ల స్థలాల సమస్య ఉందని, రజకుల పేటలో ఇళ్ల స్థలాలకి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇంతవరకు స్థలాలకి చూపించలేదని గ్రామ ప్రజలు బృందంముందు వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ధనశ్రీ, బాజీ వెంకటేశ్వరరావు, మాజేటి శివ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు,. **ప్రజాశక్తి- చల్లపల్లి(మొవ్వ) :** ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రజా సమస్యలపై పరిశీలనలో శనివారం సిపిఎం నాయకులు మొవ్వ మండలం వేములమడ గ్రామంలో దళితపేట, ఎస్ టి కాలనీల లో పరిశీలించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడుతూ. వేములమడ దళిత పేటకు వెళ్లే జడ్పీ రోడ్డు పూర్తిగా శిథిలం అవ్వడంతో గ్రామస్తులు రోడ్డుపై వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు . శ్మశానానికి వెళ్లే దారి సరిలేక వర్షాకాలం లో మరణించిన వారిని తీసుకువెళ్లడానికి బురదలో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో, శాఖ సభ్యులు బొల్లా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, పార్టీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు



బంటుమిల్లి మండలంలో...



గన్నవరం మండలంలో...




మొవ్వ మండలంలో...



పామర్రు మండలంలో...

సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు భూముల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని గన్నవరం శివారు మర్లపాలెం వద్ద జాతీయ రహదారి బైపాస్ కు సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్.హెచ్ఎఐ) ముందుకు వచ్చింది. శనివారం అధికారులు గ్రామంలోని ఫ్లైఓవర్ వద్ద భూములను పరిశీలించారు. మర్లపాలెంతో పాటు పరిసరా గ్రామాల ప్రజల సౌకర్యార్థం బైపాస్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయా గ్రామస్తులు విన్నవించుకుం టున్నారు. వీరి విజ్ఞప్తులపై ఎన్హెచ్ఎఐ సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు శనివారం ఎన్హెచ్ఎఐ రీజినల్ ఆఫీసర్ ఆర్కె. సింగ్ ఆ గ్రామానికి వచ్చి సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సాధ్యసాధ్యలను పరిశీలించారు. రైల్వే ట్రాక్కు ఇరువైపులా జాతీయ రహదారి బైపాస్ రోడ్డుకు కనెక్టివీటి అయ్యే విధంగా సర్వీస్ రోడ్డు నిర్మాణంపై స్థల పరిశీలన చేశారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణం, రైల్వే ట్రాక్పై ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి మ్యాప్లను ఆయన పరిశీలించారు. గ్రామస్తులతో సుదీర్ఘంగా మాట్లాడిన ఆర్కే. సింగ్ వారి అభిప్రాయాలను కూడా సేకరించారు. ఎన్హెచ్ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ లత, అధికారులు పాల్గొన్నారు.



నూతన కౌలు చట్టాన్ని ఆమోదించాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆదేశాల మేరకు కౌలు రైతుల రక్షణ కోసం గ్రామ గ్రామాన గల సచివాలయాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లోనే నూతన కౌలు చట్టాన్ని అమోదించాలని కోరుతూ ఘంటసాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘంటసాలపాలెం సచివాలయ సెక్రటరీ బోలెం అర్జునరావుకి శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్ర రావు, మేడంకి వెంకటేశ్వరావు, జటావతు శివ శంకర్ నాయక్ పాల్గొన్నారు.



సొసైటీలో అవినీతిపై విచారణ చేయించాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మున్సిపల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని దానిమీద కోఆపరేటివ్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ద్వారా విచారణ జరిపించి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్సిపి రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు మున్సిపల్ సిబ్బంది ఫిర్యాదు చేశారని, వెంటనే ఎమ్మెల్యే స్పందించి కోపరేటివ్ డిర్ ద్వారా ఎంక్వయిరీ వేసి మున్సిపల్ సిబ్బందికి న్యాయం చేయాలన్నారు. 20 సంవత్సరాల నుండి జరిగిన ఆడిట్ను ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు బయటపెట్టి కార్మికులను రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలన్నిటిపై సరైన విచారణ జరిపితే ఎక్కడ అవినీతి జరిగిందో, ఎవరు అవినీతి చేశారో మొత్తం బయటకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాని కొండ పాల్గొన్నారు.

ఈశ్రమ్ పోర్టల్లో పేర్లు నమోదు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఆటోనగర్లో ఈశ్రం పోర్టల్లో 148 మంది కార్మికులు నమోదు చేసుకున్నారని సిఐటియు పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం ప్రారంభించిన మొదటి రోజే ఆటోనగర్ కమిటీ గుడివాడ ఈశ్రం పోర్టల్ లో నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ నమోదును గుడివాడ కార్మిక శాఖ అధికారిణి ఏఎల్ఓ విఎన్ బిందు పర్యవేక్షించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు బొబ్బరపల్లి ఆంజనే యులు, ఎస్.కె మొహిద్దిన్ భాష, గేదెల త్రినాథ్, ఎస్.కె కాజా, ఎండి రషీద్ బేగ్, మహాదేవ ఆదినారాయణ పాల్గొన్నారు.



ప్రాంగణ ఎంపికలో 115 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : సిద్ధార్థ అకాడమి, విజయవాడ వారిచే నడపబ డుతున్న స్థానిక ఆడుసుమిల్లి గోపాల కష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శనివారం నైపుణ్యాల అభివద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొనగా ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ APSSDC సంస్థ జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి.నరేష్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులను వివిధ దశలలో పరీక్షించి ఎంపిక చేసారు. 229 మంది విద్యార్థులు హాజరు కాగా 115 మంది ఎంపిక అయినట్టు ఉపాధి శిక్షణాధికారి ఏ.శ్రీనివాసరావు డాక్టర్ వి. కిషోర్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివ నాధ్, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థులు ఈ నెల 12, 13వ తేదీలలో కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల వారు నిర్వహించిన జాతీయ ఎస్సీఓపి ఎస్ యుటోరియా సాంస్కతిక, క్రీడా పోటీలలో పాల్గొని విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు శనివారం తెలిపారు. క్యారమ్స్ పోటీలలో బీఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న ఎన్ జయశ్రీ, వి భావన రన్నర్లుగా నిలిచారు. డ్యూయెట్ డాన్స్ పోటీలలో బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న జె కాంక్ష, పి తన్మయి విజేతలుగా నిలిచారు. మీమ్స్ పోటీలో బీఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న ఎస్కే బాజీమా రెండవ స్థానం గెలుచుకుంది. స్పాట్ ఫోటోగ్రఫీలో బీఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న బి భార్గవరాం రన్నర్ గా నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులు ప్రశంసా పత్రం మెమెంటుతో పాటు నాలుగు వేల రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, అధ్యాపకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ పి బాలకష్ణ, సాంస్కతిక కమిటీ ఇంచార్జ్ డాక్టర్ వి రజనికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



'శ్రీజ్యోతి' పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం వెబ్డిజైనింగ్ ప్రోగ్రామ్లో భాగంగా కోడింగ్ హంట్ ఈవెంట్ నిర్వహించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ బ్రాంచ్ ఆధిపతి పల్లపోతు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతి అందచేశారు. అడ్వాన్స్ కోడింగ్ అవకాశం కల్పించిన కళా శాల సెక్రటరీ, కరస్పాండెంట్ సూరపనేని వెంకటరమణ, ప్రెసిడెంట్ జ్యోతిలను ఈ సందర్భంగా కంప్యూటర్ విభాగ హెచ్ఓడి, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్, ఏవో పలసపూడి మురళీకృష్ణ పాల్గొన్నారు.



కొనసాగిన ప్రజా చైతన్య యాత్రలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఈలప్రోలు రోడ్డులో గల జగనన్న కాలనీలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాల సౌకర్యం కల్పించాలని సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి మహేష్ కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కాలనీని సిపిఎం బృందంతో కలిసి శనివారం సందర్శించారు. ఈ కాలనీలో వేలాదిమంది నివసిస్తున్నారని సరైన రోడ్లు లేక గుంతలు పడి బండ్లు ఆటోలు స్కూల్ వ్యాను రావడానికి కూడా , కనీసం బియ్యం ఇచ్చే రేషన్ వ్యాన్ కూడా లోపలికి వచ్చే పరిస్థితి లేదన్నారు. మున్సిపాలిటీ వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు కాలనీ వాసులకు సరఫరా చేయాలని, రోడ్డు మార్గం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఇ.కొండలరావు, ఎస్ కె భాషా , సిపిఎం నాయకులు ఎన్ బాబ్జి, శివ కోటేశ్వరరావు, కాలనీస్థానికులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం తాతకుట్ల గ్రామం పేరాబత్తుల దళితవాడ శ్మశాన వాటికను సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు పరిశీలించారు. తాతకుంట్ల పేరాబత్తుల దళితవాడకు స్మశానవాటిక లేదని ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యం అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై పరిశీలన చేసి స్మశానవాటికకు స్థలం కేటాయించాలని, దానికి కావలసిన దారి, బోరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పేరాబత్తుల దళితవాడ వాసులు పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో భాగంగా శనివారం మండలంలోని నున్న గ్రామంలో పలువురు రైతుల్ని పార్టీ బాధ్యులు కలిశారు. మామిడి తోటలు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ ఏడాది తోటల రైతులు దారుణంగా నష్టపోయారన్నారు. తెగుళ్ళ సోకి కాపు ఏమాత్రం రాలేదు. కనీసం మందుల ఖర్చు కూడా రాదని రైతులు పోలారెడ్డి చంద్రారెడ్డి (సొసైటీ ప్రెసిడెంట్), భూముల మధుసూదనరెడ్డి, గుంటక పెదపుల్లారెడ్డి, దేవగిరి రంగారెడ్డి తదితరులు ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ప్రాధేయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఆంజనేయులు, జి.చిన వెంకటరెడ్డి, జి.వి.రంగారెడ్డి, సట్టు శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి 17వ తేదీ వరకు జరిగే ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా ఈరోజు మంగళవారం 63, డివిజన్ సుందరయ్య నగర్, రజక వీధి వద్ద పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందానికి స్థానికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పాదయాత్ర బృందానికి సమస్యలు ఏకరువు పెట్టారు. పాదయాత్రలో పాల్గొన్న సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం గెలిచి 9 నెలలు కావస్తున్నా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని దీని ఫలితంగా దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని సైడ్ కాలువల్లో చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిందని తెలిపారు. కరెంట్ బిల్లులు పెద్ద ఎత్తున పెరిగి రావడంతో కరెంటు బిల్లులు చూసి భయపడాల్సి వస్తుందని అద్దెదారులందరికీఇల్లు ఇవ్వాలని కొత్తగా పెట్టుకున్న వృద్యాప, వితంతు, వికలాంగుల పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ నాయకులు పి.సాంబిరెడ్డి, ఎల్. నిర్మల, మునాఫ్ పటేల్, పి.జగన్ తదితరులున్నారు పాల్గొన్నారు. - **విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వం అద్దెకు ఉంటున్న నిర్మాణ రంగ కార్మికులకు పక్కా ఇళ్లను కేటాయించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సిపిఎం పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు యం.బాబురావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావుతో కలిసి కార్మికుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. తాము అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డును పని చేయించి పూర్తిస్థాయిలో కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దుర్మార్గమని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాంబాబు మేస్త్రి, యస్.రాజేష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



63వ డివిజన్‌లో ప్రజాచైతన్యయాత్రలో పాల్గొన్న నాయకులు, స్థానికులు



నున్నలో మామిడి తోటను పరిశీలిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో



విజయవాడ సెంట్రల్‌లో

18న చలో విజయవాడ

ప్రజాశక్తి - తిరువూరు : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి బడ్జెట్ పెంచాలని, జోన్లువారీగా ఉన్న మెనూ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఈ నెల 18న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపి మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ పేర్కొన్నారు. ఈ మేరకు ఎంఇఒకు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సుప్రజ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు విజయవాడకు తరలి రావాలని పిలుపుని చ్చారు. రాష్ట్రం మొత్తం ఒకే మెనూ విధానం అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరావు, మధ్యా హ్న భోజన పథకం యూనియన్ నాయకులు సుల్తాన్ బేగం, ముత్తమ్మ, బిజిలి, వెంకటరత్నం, కార్మికులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు డిమాండ్

ప్రజాశక్తి - మైలవరం : రజకులపై కుల బహిష్కరణ చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్ధవరపు వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా రజకులకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చారని స్థానిక ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులు పోలీసు వారు ఆర్డర్ కాపీని పట్టించుకోకుండా ఆక్రమణదారులకే కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. రజకులతో మాట్లాడితే పెనాల్టీలు వేస్తామని గ్రామంలో డప్పు వేయించారని ఇది చాలా దుర్మార్గమైన సంఘటనని, ఇకనైనా అధికారులు స్పందించి ఆక్రమణదారులు, రజకులను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటుకు విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల కేంద్రము స్వర్ణ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన విద్యుత్ ఆదాలత్‌లో సిఎఫ్ఆర్ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ వారికి సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో విద్యుత్ వినియోగదారుల ప్రజల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం ప్రధాన పట్టణంలో బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం తరపున విజ్ఞప్తి చేసినట్లు మహేష్ తెలిపారు. నెలలో రెండు రోజులు ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కౌంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కరెంట్ ట్రూ ఆఫ్, సర్‌ఛార్జీలు భారాలు ప్రజలపై వేయవద్దని, సోలార్ పవర్ విద్యుత్ ప్రజలకు భారం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇ.కొండలరావు, పి.వెంకటేశ్వరరావు, గుంటుపల్లి రైతు నాయకులు సిహెచ్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న దృశ్యం

పరీక్ష కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్వడంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పూర్వ విద్యార్థుల సహకారంతో పరీక్ష కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు కష్టపడి చదువుకొని ఇప్పుడు పరీక్షలు రాయటానికి సిద్ధమవుతున్న విద్యార్థులు అనవసరపు ఒత్తిడికి లోను కాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని చదివి పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వర్ రెడ్డి, స్కూల్ కమిటీ ఛైర్మన్ పి నాగరాజు, గెట్ నరసింహారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : క్వింటాకు మిర్చి రూ.25 వేలకు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండే పూడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వత్సవాలు రైతు సంఘం మండల కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్చి పంటను ప్రతి రైతు దగ్గర నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో మిర్చి పండించిన రైతులకు ధర లేక పెట్టిన పెట్టుబడి కూడా రాక అడ్డగోలుగా అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. వేలాది రూపాయలు మిర్చి పంటకు పెట్టుబడి పెట్టి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు మరలా అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో ఇదే సంవత్సరంలో క్వింటా మిర్చి రూ.25 వేలు ధర పలికితే నేడు మద్దతు ధర అనే పేరుతో 11,000 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని అని పేర్కొన్నారు. రైతు పరిస్థితి మూలికే నక్క మీద తాటికాయ పడ్డ పరిస్థితిలా నెలకొందని ఆగ్రహం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్వింటా మిర్చి ధర వేల కొనుగోలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమస్య లపై ఈనెల 18 19 తేదీల్లో మండల కేంద్రంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, ఆధ్వర్యంలో ధర్నాల నెరవేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు కంచర్ల కొండయ్య, కూరపాటి వెంకటి పాల్గొన్నారు.

యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: యువత ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని సీనియర్ అడ్వకేట్ జె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్, జగ్గయ్యపేట కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన యువతను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. వినియోగదారుల రక్షణ చట్టం దాని సవరణలపై అవగాహన కల్పించారు. వినియోగదారులకు హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని తెలిపారు. సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి తెలుసుకొని నాణ్యమైన ఉత్పత్తులు, సేవలను డిమాండ్ చేయవలసిన అవసరాన్ని విశదీకరించారు. అడ్వకేట్ డి కరుణాకర్ ఆన్లైన్ మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. విశ్వ భారతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జె.తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి సిబ్బంది, ట్రస్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంప్ సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న సదరన్ రీ వెరిఫికేషన్ క్యాంప్‌ను శనివారం ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించి రీ వెరిఫికేషన్‌కి వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి టెంట్, కుర్చీలు, మంచినీటి సౌకర్యం, అల్పాహారం ఏర్పాటు చేశారు. తానే స్వయంగా అల్పాహారాన్ని వికలాంగుల దగ్గరికి వెళ్లి అందజేశారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేని రాధాకష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరేకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు, మల్లెల కొండయ్య, వేదులాపురి సైదా, దువ్వల రామకష్ణ, కాటగాని నరసింహారావు, చిలుకూరి వెంకటేశ్వర్లు ,కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : కావుసారా నిర్మూలనకు మరింత కఠినంగా వ్యవహరించాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తిరువూరు, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. శనివారం తిరువూరు ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన అధికారులకు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. నవోదయం కార్యక్రమం అమలు, సారా నిర్మూలన విషయంలో ఎటువంటి అలసత్వం వహించవద్దని సూచించారు. పదేపదే నేరాలకు పాల్పడే నిందితులపై పీడీ చట్టం నమోదు చేయాలని శర్మ తెలిపారు. అనంతరం వేమిరెడ్డిపల్లి తండాలో నవోదయం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుబాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాంశివ, తిరువూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైసిపి మండలాధ్యక్షుడికి సన్మానం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడిగా ఓలేటి దుర్గారావును ఎన్నుకున్న సందర్భంగా తాతకుంట్ల వైసిపి ముస్లిం నాయకులు ఆయన గృహంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ కాలేశావలి షేక్ కాశిం, షేక్ పెద్ద వలి, షేక్ ఛాన్ భాషా పేరాబత్తుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : మక్కపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు మూడువేల రూపాయలు విలువగల పరీక్ష సామాగ్రిని పూర్వ విద్యార్థులు గూడెపు అంజి, యంద్రాతి రమేష్ (రిలాక్స్ కాంప్లెక్స్)లు ఇన్చార్జి హెచ్ఎం పిచ్చేశ్వరమ్మ చేతుల మీదుగా 26 మంది విద్యార్థులకు అందజేశారు. రమేష్ మాట్లాడుతూ పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు తీసుకురావాలని తాను ఇదే పాఠశాలలో చదివి మండలం స్థాయిలో రెండో స్థానం వచ్చాననిరమేష్ తెలిపారు 550 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి రూ.5116లు ఇస్తామని అంజి, రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఉపాధ్యాయులు అభినందించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో వక్తలు

ప్రజాశక్తి-నందివాడ : పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని విద్యార్థులు తెలిపారు. ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల ఎదురయ్యే అనర్థాలను గ్రామస్తులకు పలు కార్డులతో ప్రదర్శన ఇస్తూ, వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల చెత్తా చెదారాన్ని శుభ్రపరిచారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడటం ప్రమాదకరం అనిమానికొండ పంచాయితీ క కార్యదర్శి, ఇన్ చార్జ్ ఇఒపిఆర్డీ ప్రకాష్‌నాథ్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా మానికొండ, పెద్ద ఆవుటపల్లి,ఆత్కూరు,తేలప్రోలు గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు. పెద్ద ఆవుటపల్లి కార్యదర్శి జె యోహాను, ఆత్కూరు కార్యదర్శి జి అప్పారావు వివిధ పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అవనిగడ్డ మండలంలో పలుచోట్ల నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణ వద్ద తాసిల్దార్ కే. నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎం మరియాదేవి, ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రామ సర్పంచ్ గో రుమూచ్చు ఉమా చీపురు పట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదుట మానవహారం ఏర్పాటు చేశారు. ఏ అరుణ ఈవో అనిత, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనగా వారిచేత అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డి సి హెచ్ ఎస్ డాక్టర్ జై కుమార్ పాల్గొని ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. శనివారం గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. తొలుత మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పార్కులో చెత్తను తొలగించారు. కమిషనర్ బి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పాల్గొన్నారు.

అలాగే బాపూజీనగర్ యుపిహెచ్‌సి వైద్యాధికారి జాన్‌డేవిడ్ ట్వీన్‌సన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణ ఎ విజయ ఫ్లొరెన్స్, సూపర్‌వైజర్ బికెడి దుర్గాభవాని, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే మల్లాయపాలెం పంచాయతీలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద వాడి పారవేసే ప్లాస్టిక్ వినియోగం చేయకుండా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రత్యేక అధికారి బివై విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బి కోటయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా మండలంలో పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రత్యేక అధికారి టి విజయ సారధి గ్రామాల్లో పారిశుధ్య పనులను శనివారం పరిశీలించారు. అలాగే ఉలవలపూడి గ్రామ సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు గ్రామస్తులక చెత్త సేకరణకు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు,ఎ జయలక్ష్మి, ఎలీషా రావు, విజయ్, రాజేష్, కరీముల్లా, పంచాయతీ, సచివాల సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమం లో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అన్నారు. కేసరపల్లి వికేఆర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ , పెయింటింగ్ పోటీలు నిర్వహించారు, ఈ పోటీల్లో గెలుపొందిన రక్షిత, కౌశిక్, వెంకటలక్ష్మి, ఉమా కార్తీకులకు బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణతోపాటు ఐటీ పార్క్ రోడ్లో చెత్తను, కాగితాలను ఏరిపారవేసి శుభ్రం చేశారు. ప్రభుత్వం పిలుపును అందుకుని పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీనివాసరావు, లలితా బాయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నెలలో మూడో శనివారం సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా స్వచ్ఛ సేవ కార్యక్రమాల్లో పాల్గొని ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. దేవస్థానం ప్రాంగణంలో ఎక్కడ చూసినా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులు ఈ సందర్భంగా కిందిస్థాయి సిబ్బందికి సూచించారు.

ప్లాస్టిక్ కవర్ల అనర్థాలపై ప్రచారం

ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని ఆదివారం గన్నవరం పట్టణంలో అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపీడీవో స్వర్ణలత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, మరి కొంతమంది అధికారులు షాపుల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే నష్టాలను చెప్పారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని అదుపు చేయడానికి వ్యాపారస్తులు సహకరించాలని స్వర్ణలత కోరారు. అదేవిధంగా షాపుల వద్ద చెత్తాచెదారం ఇష్టానుసారంగా పార వేయవద్దని చెప్పారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని ప్రతిజ్ఞ చేయించారు.

బౌద్ధ స్తూపం వద్ద పరిశుభ్రత

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామంలోని బౌద్ధ స్తూపం వద్ద, బుద్ధ మ్యూజియం వద్ద పరిసరాలను కష్ణా జిల్లా పర్యాటక శాఖ అధికారి రామ్‌లక్ష్మణ్ పారిశుధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి శుభ్రం చేశారు. మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘంటసాలలోని బౌద్ధ స్తూపం వద్ద పరిసరాలను ఆయన శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమీపంలోని సంపద సష్టి కేంద్రాన్ని సందర్శించి తడి పొడి చెత్త సేకరణ విషయమై పంచాయతీ కార్యదర్శితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణాయూనివర్శిటీలో పరిసరాలు శుభ్రం చేస్తున్న వీసీ



అవనిగడ్డ మండలంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కెయులో స్వర్ణాంధ్ర స్వచాంధ్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమంలో భాగంగా శనివారం కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆధ్వర్యంలో కె యూ ప్రాంగణంలో పిచ్చిఒక్కలను, చెత్తా చెదారాలను తొలగించారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల శుభ్రత కూడా అంతే ముఖ్యమని వీసీ తెలిపారు. ఇందులో భాగంగా పర్యావరణాన్ని మెరుగ్గా ఉంచుకోవాలనే సదాశయంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో నెల ఒక ఉద్దేశంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ నీళ్ల సీసాల వాడకం లేకుండా చెత్తాచెదారం పేరుకోకుండా నివారించుటకు నిర్ణయించామన్నారు.ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వర్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష,సిబ్బంది,ఎన్ సి సి విద్యార్ధులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ పరిధిలో ప్లాస్టిక్ నీటి సీసాల వాడకం నిషేధం :కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా మచిలీపట్నం కలెక్టరేట్ పరిధిలో ప్లాస్టిక్ నీటి సీసాల వాడకం నిషేధిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నియంత్రణ, ప్లాస్టిక్ నీటి సీసాల వాడకం నిషేధంపై స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీలైనంత వరకు కలెక్టరేట్ పరిధిలో ప్లాస్టిక్ నీళ్ల సీసాల వాడకం లేకుండా చెత్తాచెదారం పేరుకోకుండా నివారించుటకు నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ డ్వామా, డి ఆర్ డి ఏ పిడిలు పాల్గొన్నారు.

వంతెన పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నుండి అశ్వరావు పాలెం మీదుగా మందపాకల వెళ్లే ఒకటో నెంబర్ పంటకాలోపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో గ్రామ సర్పంచ్ పి లంకమ్మ ప్రసాద్ ఆర్అండ్‌బి డిఈఈ రమేష్ నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు లు శనివారం వంతెనను పరిశీలించారు. 70 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పూర్తిస్థాయిలో సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనితో శాసనసభ్యులు మండలి పెద్ద ప్రసాద్ దష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లగా నూతన వంచన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించడంతో వంతెనను పరిశీలించారు. వంతెన కింద భాగంలో పట్టకాలువలోకి కొంత భాగం వంతెన కూలిపోయి ఏ క్షణంలోనైనా ఈ వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని గ్రహించి ఈ కాలువపై ఇప్పటికే 900 ఎకరాల భూమి సాగులో ఉండగా ఈ కాలువను మందపాకల వరకు పొడిగించే అంచనాలు కూడా ఇటీవల తయారు చేశారు. ఈ వేసవిలోనే వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ నీటి సంఘాల అధ్యక్షులు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా

గ్రామాల అభివృద్ధికి కృషి : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల : స్వచ్ఛ ఆంధ్రను విజయవంతం చేయాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శనివారం పమిడిముక్కల మండల అబివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మండలంలో జాతీయ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, చెరువులు తవ్వకాలు చేపట్టాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఏనుగు వెంకటరమణకుమారి, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసానివేద సుప్రజ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, మండల అభివృద్ధి అధికారి డి వెంకటేశ్వరావు, సర్పంచి ముళ్ళపూడి సునీత, కార్యదర్శులు ప్రసాదు, రమణ పాల్గొన్నారు.

వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

- జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి వి.పార్వతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రతి వినియోగదారుడు వారి హక్కులు తెలుసుకోవాలి జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి వి.పార్వతి సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025 సందర్భంగా శనివారం స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో "స్థిరమైన జీవన శైలికి కేవలం మార్పు" అనే అంశం ఇతి వత్తముగా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యములో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వి.పార్వతి మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం- 2019 గురించి వివరిస్తూ ఈ చట్టం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, అక్రమ వ్యాపార విధానాల బారిన పడకుండా, మోసపూరిత ప్రకటనలచే ప్రభావితం కాకుండా నాణ్యమైన వస్తుసేవలను కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకీ బిల్లు తీసుకుంటూ, ఎం ఆర్ పి, కన్నా అధిక ధర చెల్లించకుండా, కొనుగోలు సమయంలో నాణ్యత. పరిమాణం, ధర, స్వచ్ఛత విషయంలో రాజీపడకుండా, మోసం జరిగిన పక్షంలో ప్రశ్నించాలని, అవసరమైతే వినియోగదారుల కమీషన్ లో పిర్యాదు చేయడానికి కూడా ముందుకు రావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ లీగల్ మెటరాలజీ టి రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఆహార భద్రతా అధికారి గోపాల కష్ణా, జిల్లా మెడికల్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అరుణ్,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

కాన్షీరామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- ఘంటసాల : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాన్షిరాం చేసిన సేవలు ఆదర్శనీయమని బీఎస్పీ అవనిగడ్డ నియోజకవర్గ ఇంచార్జి గుంటూరు నాగేశ్వరరావు అన్నారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో బీఎస్పీ కార్యాలయంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి బీఎస్పీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మద్దాల బాలయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు వంగలపాటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సిద్దెల పోతురాజు, చుట్టూరి వెంకటేశ్వరరావు, కాంద్రు దీనమ్మ, చుట్టూరి చంద్రలీల, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** బహుజనులు రాజకీయంగా ఎదగాలని పాటుపడిన మహెూన్నత వ్యక్తి కాన్సీరామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రా చేయటం మురళి అన్నారు. కాన్సిరాం 91వ జయంతి వేడుకలను గన్నవరం దళితవాడలోని అంబేద్కర్ పార్కులో మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. బహుజనుల అభ్యున్నతికి పాటుపడిన వారిని ఎప్పటికీ మర్చిపోకూడ దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు.



ఘంటసాల మండలంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

వాటర్ బాటిళ్లు పంపిణీ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం 91 వ జయంతి పురస్కరించుకుని డా. బిఆర్ అంబేడ్కర్ యువజన సంఘం, మాల యువసేన ఆధ్వర్యములో పదవ తరగతి విద్యార్థినులకు వాటర్ బాటిళ్లు, పెన్నులు, పౌచ్ లు పంపిణీ చేశారు. శనివారం మచిలీపట్నం లోని స్థానిక ఆర్‌సిఎం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లకు ప్రధానోపాధ్యాయులు ప్రమీల చేతుల మీదుగా పంపిణీ చేశారు. బహుజన సమాజ్ పార్టీ మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సౌడాడ బాలాజీ, డా బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి విజయ్, మాల యువసేన నాయకులు గుంటూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** బహుజన సమాజ వాద పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీరాం జయంతిని శనివారం నిర్వహించారు. అవనిగడ్డ ప్రధాన సెంటర్లో జై భీమ్ భారత్ పార్టీ ఆటో వర్కర్స్ వైఎస్ఆర్సిపి ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో కాన్షీరాం చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల అంబేద్కర్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దిగజారిన పంట ఉత్పత్తుల ధరలు

ప్రభుత్వాలు మారుతున్నా రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో పండిన ధాన్యం సేకరణకు అరకొర లక్ష్యం నిర్ధారించడం ఆందోళనకు గురి చేస్తోంది. రబీ సీజన్‌లో కృష్ణాలో అత్యధిక విస్తీర్ణంలో పండిన మినుము పంటతో పాటు, ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లాల్లో పండించిన మిర్చి, పత్తి పంటల ధరలు దిగజారడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సేద్యం ఖర్చులు, ఎరువులు, పురుగుమందులు ధరలు ఏటా పెరిగిపోతున్నాయి. పెరిగిన పెట్టుబడి వ్యయానికి అనుగుణంగా కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పి) నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. రబీ సీజన్‌లో కృష్ణాలో అత్యధిక విస్తీర్ణంలో 2 లక్షల 79 వేల 947 ఎకరాల్లో మినుము సాగుచేశారు. గత ఏడాది క్వింటా రూ.9,100 నుంచి 9,500 వరకు అమ్మిన మినుముల ధరలు ఈ ఏడాది భారీగా దిగజారాయి. మార్కెట్‌లో క్వింటా రూ.7,500 నుండి రూ.7,600 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే క్వింటాకు రూ.2 వేలు తగ్గించి రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. ఒక్క మినుము పంట ధరలు మాత్రమే కాదు.. ఈ సీజన్‌లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పండించిన పెసర,

7 వీక్షణం

పత్తి, మిర్చి తదితర వాణిజ్య పంటల ధరలు గతేడదితో పోల్చితే భారీగా దిగజారాయి. పెట్టిన పెట్టుబడులు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం సేకరణకు అరకొర లక్ష్యం

ప్రభుత్వాలు మారినా రైతుల నుంచి ధాన్యం సేకరించడంలో ఈ సీజన్‌లోనూ నిర్లక్ష్యం కొనసాగింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాలో 3 లక్షల 75 వేల 053 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగయింది. 9 లక్షల 79 వేల మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా. తొలుత 5 లక్షల 67 వేల మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కె)ల ద్వారా కొనుగోలు చేశారు. ఆర్‌ఎస్‌కెల్లో ట్రక్‌షీట్‌లో తేమశాతం కాలమ్‌ను ఆన్‌లైన్‌లో పూర్తి చేయకుండా మ్యాన్‌వల్‌గా రాయడం సమస్యగా మారింది. నవంబర్, డిసెంబర్ నెలల్లో ధాన్యంలో తేమ, నూకశాతం ఎక్కువగా ఉందని సాకులు చూపుతూ రైస్ మిల్లర్లు 75 కిలోల బస్తాకు రూ.200 వరకు కోత పెట్టారు. మార్చి నెలలో కప్పలు నూర్చిన రైతులకు ధాన్యం అమ్ముకోవడం గగనంగా మారింది. లక్ష్యం పూర్తయిందని చెబుతూ వారం రోజులుపైగా సేకరణ నిలిపివేశారు. రైతుల నుంచి వత్తిడి రావడంతో తాజాగా మరో 30 వేల టన్నులు సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా వ్యాప్తంగా మరో 4.17 లక్షల టన్నులు సేకరించాల్సి ఉండగా అరకొరగా సేకరణ లక్ష్యం ఇవ్వడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.

- డిఎస్‌ఆర్‌వి.ప్రసాదు



ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు చూస్తున్న సందర్శకులు

సైన్స్ ఎక్స్‌పోలో డోలాస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నందిగామ : సైన్స్ ఎక్స్పోలో డోలాస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. స్టూడెంట్ ఇన్నోవేషన్, సైంటిఫిక్ జిజ్ఞాస వేడుకలు రామన్నపేట రోడ్ డోలాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. డూలాస్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. వీటిలోని ఎన్నో ఆకృతులను విద్యార్థులు ప్రదర్శించి తల్లిదండ్రులను, సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డోలాస్ ట్రస్ట్ చైర్మన్ పగిడిపల్లి దేవ సహాయం, అడ్మినిస్ట్రేటివ్ పగిడిపల్లి వినోద్, జ్ఞాన వరకుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, డూలాస్ అకాడెమీ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీవాహిణి వార్షికోత్సవం వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజనీరింగ్ కళాశాల వార్షి కోత్సవ వేడుకలు శనివారం రాత్రి కళాశాల ఆవ రణలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా మాజీ ఏపీపీఎస్ చైర్మన్, జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ కాకినాడ సివిల్ ఇంజ నీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ భాస్కర్ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంతో పోటీపడాలంటే విద్యార్థులకు డిగ్రీతో పాటు నైపుణ్య స్కిల్స్ అవసరమన్నారు. అనంతరం అకాడ మిక్ టాపర్స్‌కు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, నృత్యాలతో ఉర్రూత లూగించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మాల మురళి బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్ర బాబు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కర స్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోలిశెట్టి లీలా గోపాలకష్ణమూర్తి, డిప్లమో ప్రిన్సి పాల్ వై కష్ణ, డీన్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లోనూ పన్ను చెల్లింపులు

విజయవాడ : నగర ప్రజలందరూ ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, డ్రైనేజ్ పన్ను, త్రాగునీటి పన్నులు చెల్లించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని క్యాష్ కౌంటర్లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్చి 31, 2025 వరకు నగర ప్రజలు తమ తమ అసెస్మెంట్లకు ఉన్న పన్నులు త్వరితగతిన చెల్లించి, వడ్డీ పడకుండా సకాలంలో చెల్లించాలని కోరారు. ఎక్కువ కాలం నుండి పన్నులు చెల్లించని వారికి డ్రైనేజ్ కనెక్షన్, త్రాగునీటి కనెక్షన్ తొలగిస్తున్నారని, ప్రజలు దీన్ని గమనించి విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన పన్ను బకాయలు త్వరితగతిన చెల్లించాలని తెలిపారు.



ఎంఎల్ఎ, ఎంఎల్‌సిల క్రీడలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్ర విభజన తర్వాత ఎపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈ నెల 18, 19, 20వ తేదీల్లో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, డా.దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియాల్లో జరిగే క్రీడలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను శాప్, విఎంసి అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, త్రోబాల్, టెన్నిస్, కబడ్డీ, థగ్గవార్, అథ్లెటిక్స్ 100 మీటర్ల కోర్టులను పరిశీలించారు. డా.దండమూడి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్రీడల ఏర్పాట్లకు సంబంధించి వీఎంసీ అధికారులకు, శాప్ అధికారులకు పలు సూచనలు చేశారు. శాప్, విఎంసి అధికారులు సమన్వయం



చేసుకుని ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. కార్ పార్కింగ్, తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, వేదికలు, గ్యాలరీల ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్, శాప్ అధికారులు, వీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఫెర్రీలో యువకుడి హత్య

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఫెర్రీలో శనివారం తెల్లవారుజామున జరిగిన హత్య స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం మద్యం మత్తులో యువకుల మధ్య చెలరేగిన వివాదం వల్ల ఈ హత్య జరిగినట్లుగా భావిస్తున్నారు. హతుడు కంచికచర్ల చెందిన జరబన వెంకట్‌గా అధికారులు గుర్తించారు. గత కొంతకాలం క్రితం కంచికచర్లకు చెందిన యార్లగడ్డ విజయ్ హత్య కేసులో ఇతను నిందితుడుగా ఉన్నట్లుగా సమాచారం. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం షటక్ రోడ్లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కొంతకాలం నుండి నివాసముంటున్నట్లు సమాచారం. నిందితుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కట్టలేరు వంతెన నిర్మాణం ఎప్పుడో !

సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ప్రశ్న

ప్రజాశక్తి - గంపలగూడెం : కట్టలేరుపై వంతెన నిర్మాణం ఎప్పుడు అని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ఆరు సంవత్సరాలుగా 20 గ్రామాలకు చెందిన ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అన్నారు. శనివారం గంపలగూడెం వచ్చిన ఆయన కట్టలేరు వంతెన ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడారు. 2018లో (శిథిలావస్థకు చేరి) వరదల కారణంగా దెబ్బతిన్న ఈ వంతెనను అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ వెంటనే నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తిరిగి అదే సందర్భంలో కలెక్టర్‌తో పాటు ఎంతోమంది సందర్శించారు. కానీ పని జరగలేదన్నారు. తదుపరి సాక్షాత్తు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తిరువూరు సభలో 26 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించి, పట్టించుకోలేదన్నారు. స్థానిక నాయకులు బాబు వస్తే బ్రిడ్జి వస్తుందని, అనేకమార్లు బ్యానర్లు కట్టి, ప్రచారం చేసుకున్నారు. బాబు వచ్చి 8 నెలలు గడిచిన గత్యంతరం లేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ కార్యదర్శి గువ్వల సీతారామరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం, బండి వీరబాబు, సత్యంబాబు తదితరులు ఉన్నారు.



వంతెన పరిశీలిస్తున్న డివి.కృష్ణ, తదితరులు

అమృత విద్యా పీఠ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దాల్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టడీస్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన సదస్సులో అమత విశ్వ విద్యాపీఠ్ అమరావతి క్యాంపస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరచారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.కె.జయ శంకర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. హ్యాకథన్, డీ కోడ్ అంశంలో జరిగిన పోటీలో అమృత విద్యా పీఠ్ అమరావతి క్యాంపస్ విద్యార్థులు రూ.లక్ష నగదు బహుమతి సాధించడంతో పాటు, ప్రథమ స్థానం సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల యాజమాన్యంతో పాటు పలువురు అభినందించారని తెలిపారు.

స్టెల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు తీసుకువస్తున్నాయి. మహిళ విద్యార్థులు వాటిని ఉపయోగించుకుని ఎంటర్ ప్రెన్యూర్స్ గా ముందడుగు వేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 విజన్ కి విద్యార్థులే టార్చ్ బేరర్స్. ఎపికి ఎన్నో సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలు, సర్వీస్ ఇండస్ట్రీలు రాబోతున్నాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మేరీస్ స్టెల్లా కాలేజీలో మార్పు ట్రస్ట్, స్టెల్లా కాలేజీ లోని మహిళా సాధికారత విభాగం సంయుక్తంగా శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపికేశినేని శివనాథ్ (చిన్ని) కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛానల్సర్ కూన రాంజీతో కలిసి హాజరయ్యారు. ఈ కాలేజీలో విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఇన్ఫర్మేషన్ కార్నర్ సెంటర్‌ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. మార్పు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టెల్లా కాలేజీ విద్యార్థులు మహిళ సమస్యలపై సర్వే ద్వారా ఇంటర్న్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోషల్ రెస్పాన్స్ బులిటీతో పలు సేవలు చేసిన వారిని ఎంపి సత్కరించారు. సభా అనంతరం సోషల్ రెస్పాన్స్ బులిటీతో పలు సేవలు అందించిన మహిళా పోలీస్ అకవరపు రాధ, గుప్పెడు బియ్యం అనూష, వర్ధి పవన్ కుమార్, డాక్టర్ నూరి పర్వీన్, డాక్టర్ మనోహరి, అంగన్ వాడీ వర్కర్స్ యల్లా రవి, బి.భారతి, బి.చైతన్య, ఎమ్.సుగంధకుమారి, రేఖ లను ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు. కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ లీనా క్వాడ్రాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జెస్సింతా క్వాడ్రాస్, మార్పు ట్రస్ట్ చైర్మన్ సూజీ, మార్పు ట్రస్టీ సాధిక్, హైకోర్ట్ లాయర్ డి.అనుమప లతోపాటు స్టెల్లా కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపి శివనాథ్